

మెదడుకు మేత..

# కరెంట్ మీటర్

మెజారిటీ.. మేకెనా?

**1** ఇటీవల దక్షిణ అమెరికాలోని శాన్‌సాల్వడార్ నగరంలో జరిగిన 'మిస్ యూనివర్స్–2023' పోటీల్లో విశ్వసుందరి కిరీటం దక్కించుకున్న అందాలభామ?

**2** వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీలో ఆస్ట్రేలియాతో సెమీ ఫైనల్ తర్వాత వన్డే క్రికెట్‌కు దక్షిణాఫ్రికా ఆటగాడు వీడ్కోలు పలికాడు. వరల్డ్ కప్ ఒక టోర్నీలో 500కు పైగా పరుగులు చేసి, 20 క్యాచ్‌లు పట్టిన తొలి వికెట్ కీపర్‌గా రికార్డు సాధించిన ఆ ఆటగాడి పేరు?

**3** అర్జెంటీనా ఎన్నికల్లో అధ్యక్ష స్థానాన్ని కైవసం చేసుకున్న అతి మితవాద నాయకుడు ఎవరు?

**4** జంతు ప్రేమికుల వ్యతిరేకత కారణంగా ఒక ఆసియా దేశం వందల ఏండ్లుగా తమ ఆహారంలో భాగమైన కుక్క మాంసంపై నిషేధం విధించనున్నట్టు వార్తలు వచ్చాయి. అది ఏ దేశం?

**5** ఆతిథ్యరంగ దిగ్గజం ఒబెరాయ్ గ్రూప్ ప్రస్థానం 1934లో సిమ్లాలో చిన్న హోటల్‌తో మొదలై ఏడు దేశాలకు విస్తరించింది. ఒబెరాయ్ గ్రూప్ గౌరవ చైర్మన్ నవంబర్ 14న కన్నుమూశారు. ఆయన ఎవరు?

**6** ఏడాది కాలంగా సాంకేతిక ప్రపంచంలో చాట్ జీపీటీతో ఓపెన్ ఏఐ సంస్థ నిరంతరం వార్తల్లో నిలిచింది. ఆ సంస్థ సహ–వ్యవస్థాపకుడిగా సంచలనం సృష్టించిన కంపెనీ సీఈవో తొలగింపు వరకూ వెళ్లి.. వార్తలకెక్కింది. ఇంతకీ ఆయన ఎవరు?

**7** భారతదేశంలో కంటి వైద్యానికి సంబంధించిన అతిపెద్ద దాతృత్వ వైద్యశాలల్లో శంకర నేత్రాలయ ఒకటి. ఆ సంస్థ వ్యవస్థాపకుడు అయిన ప్రముఖ నేత్ర వైద్యులు నవంబర్ 21న మరణించారు. ఆయన పేరేంటి?

**8** భారత్ వేదికగా జరిగిన ఐసీసీ వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా జట్టు భారత్‌ను ఓడించి 6వ సారి కప్ గెలుచుకుంది. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు, వికెట్ల రికార్డు ఎవరు దక్కించుకున్నారు?

**9** స్వలింగ సంపర్కాలను ప్రోత్సహించే ఇతివృత్తంతో తీశారనే ఆరోపణతో కువైట్, ఖతార్ దేశాలు... ఏ మలయాళ సినిమాపై నిషేధం విధించాయి?

**10** ధూమ్, ధూమ్ 2..లాంటి పక్కా కమర్షియల్ చిత్రాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న బాలీవుడ్ దర్శకుడు ఇటీవల మరణించారు. ఆయన ఎవరు?





















## జవాబులు

1. షెనిస్ పలాసియోస్ (నికారాగ్వా దేశం)
2. క్వింటన్ డికాక్
3. జేవియర్ మిలీ (53 ఏండ్లు)
4. దక్షిణ కొరియా
5. పృథ్వీరాజ్‌సింగ్ ఒబెరాయ్
6. సామ్యూల్ హారిస్ ఆల్ట్‌మాన్ (సామ్ ఆల్ట్‌మాన్)
7. డాక్టర్ ఎస్.ఎస్.బద్రీనాథ్ (83 ఏండ్లు)
8. టీమ్ ఇండియా ఆటగాళ్లు విరాట్ కోహ్లి (765 పరుగులు), బౌలర్ మహమ్మద్ షమి (24 వికెట్లు)
9. మమ్ముట్టి నటించిన 'కాదల్– ద కోర్'
10. సంజయ్ గఢ్వీ (56)